డిసిసిబి చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి - పోలాకి

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ కరిమి రాజేశ్వరరావు తన పదవికి బుధవారం రాజీనామా చేశారు. దీంతోపాటు మండంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవికీ రాజీనామా చేశారు. ఆయనతో పాటు సొసైటీ డైరెక్టర్లు చింతాడ భీమారావు, బోర శ్రీరామ్మూర్తి తమ పదవులకు రాజీనామా చేసి, ఆ పత్రాలను సిఇఒ బి.రాంబాబుకి అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో డిసిసిబి చైర్మన్‌గా తనకు అవకాశం లభించిందన్నారు. డిసిసిబి అభివృద్ధికి తనవంతు కృషి చేశానన్నారు. తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నాయుడు గారి కుటుంబం

- ఒకే కుటుంబానికి రెండు చోట్లా మంత్రి పదవులు
- కళింగ, కాపు తరగతులకు మొండిచేయి
- అసంతృప్తితో రగిలిపోతున్న వైనం
- బ్యాలెన్స్ తప్పిన కేబినెట్ కూర్పు

కేబినెట్ జాబితాపై ఉత్కంఠ వీడింది. మంత్రివర్గం ఏర్పాటుపై అనేక కసరత్తులు చేసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం అర్ధరాత్రి తర్వాత పేర్లను ప్రకటించారు. జిల్లా నుంచి ఒక్కరికే అవకాశం దక్కింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ నేత కింజరాపు అచ్చెన్నాయుడుకే ఛాన్స్ లభించింది. కేబినెట్‌లో జిల్లాకు చెందిన ఒకరిద్దరు పేర్లు వినిపించినా, చివరకు అచ్చెన్నాయుడుకే కిరీటం దక్కింది. కేబినెట్ కూర్పులో యువత, క్లీన్ ఇమేజ్, రాబోయే పది, 15 ఏళ్ల వరకు పనిచేయగలిగే సామర్థ్యం ఉన్న వారికే స్థానం కల్పిస్తారంటూ సంకేతాలు వచ్చినా, జిల్లా వరకు వాటికి మినహాయింపు ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. అదీగాక సామాజిక సమీకరణాల పరంగానూ బ్యాలెన్స్ తప్పిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సాధారణంగా సామాజిక సమీకరణాల ఆధారంగానే ఏ ప్రభుత్వంలోనైనా కేబినెట్ కూర్పు ఉంటుంది. గతంలో కాంగ్రెస్, తర్వాత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఆ ప్రాతిపదికనే అవకాశాలను కల్పించి ఆయా సామాజిక తరగతులను సంతృప్తిపరుస్తూ వస్తున్నాయి. జిల్లాలో ప్రధానంగా కళింగ, వెలమ, కాపు సామాజిక తరగతులను సంతృప్తిపరిచేలా గత ప్రభుత్వాలు వ్యవహరించాయి. ఈసారి ఏర్పడిన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంలో సమతుల్యం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వెలమ సామాజిక తరగతికి చెందిన ఎంపీ రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కడంతో, అదే సామాజిక తరగతి నుంచి కింజరాపు అచ్చెన్నాయుడుకు రాష్ట్ర కేబినెట్‌లో అవకాశం ఉండకపోవచ్చని అంతా భావించారు. అదీ ఒకే కుటుంబానికి పార్టీ అధిష్టానం రెండు పదవులు ఇవ్వకపోవచ్చని అంతా అంచనా వేశారు. దీంతో కళింగ, కాపు సామాజిక తరగతి ఎమ్మెల్యేలకు అవకాశం దక్కవచ్చన్న చర్చ నడిచింది. వీటన్నింటినీ పక్కనపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు... అచ్చెన్నాయుడు వైపే మొగ్గు చూపారు. దీంతో ఆయా సామాజిక తరగతులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నాయి.

గతానికి భిన్నంగా నిర్ణయాలు

రాష్ట్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం సామాజిక సమీకరణాల సమతుల్యత దెబ్బతినకుండా మూడింటికీ సమ ప్రాధాన్యం ఇచ్చింది. ఉమ్మడి జిల్లాలో కింజరాపు అచ్చెన్నాయుడుని కేబినెట్‌లోకి తీసుకున్న చంద్రబాబు, ఆయనకు కార్మికశాఖను కట్టబెట్టారు. ఆ తర్వాత జరిగిన కేబినెట్ విస్తరణలోనూ ఆయన్నే మంత్రిగా కొనసాగిస్తూ రవాణా, బిసి సంక్షేమశాఖను కేటాయించారు. ఆయనతో పాటు కాపు సామాజిక తరగతి నుంచి మంత్రివర్గ విస్తరణలో టిడిపి సీనియర్ నేత కిమిడి కళా వెంకటరావుకు విద్యుత్‌శాఖ మంత్రి పదవి ఇచ్చారు. కళింగ సామాజిక తరగతికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో తొలిసారి గెలిచినా, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు విప్ పదవిని కేటాయించారు.

అదే సామాజిక తరగతికి చెందిన టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి సతీమణి ధనలక్ష్మికి జెడ్‌పి చైర్‌పర్సన్ పదవి ఇచ్చారు. ఈసారి మాత్రం ఆ రెండు సామాజిక తరగతులనూ విస్మరించడంపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. 2014లో టిడిపి ఎన్‌డిఎలో ఉన్నా రామ్మోహన్‌నాయుడుకి కేంద్ర మంత్రివర్గంలో ఎటువంటి పదవి దక్కలేదు. ఇప్పుడు కేంద్ర కేబినెట్‌లో అవకాశం లభించడంతో, రాష్ట్ర మంత్రివర్గంలో తమకు అవకాశం లభిస్తుందని ఆ రెండు సామాజిక తరగతులకు చెందిన ఎమ్మెల్యేలు భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఆ రెండు తరగతులను ఒకేసారి సంతృప్తిపరిచే అవకాశం లేకున్నా, కనీసం వారిలో ఒకరికి మంత్రి పదవి ఇస్తే కొంతమేర న్యాయం చేసినట్లు ఉండేదని ఆయా సామాజిక తరగతుల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

గత ప్రభుత్వంలో సామాజిక సమతుల్యత

సామాజిక తరగతులకు న్యాయం చేసే విషయంలో గత వైసిపి ప్రభుత్వమే కొంత నయమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. శాసనసభ స్పీకర్, డిప్యూటీ సిఎం వంటి కీలక పదవులను ఆయా సామాజిక తరగతులకు కేటాయించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తొలి విడతలో కళింగ సామాజిక తరగతికి చెందిన తమ్మినేని సీతారాంకు స్పీకర్ పదవిని కట్టబెట్టింది. వెలమ సామాజిక తరగతి నుంచి ధర్మాన కృష్ణదాస్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి అప్పగించింది. మత్స్యకార సామాజిక తరగతికీ న్యాయం చేసింది. సీదిరి అప్పలరాజుకు మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రిగా అవకాశం కల్పించింది. రెండున్నరేళ్ల తర్వాత మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో ధర్మాన కృష్ణదాస్ స్థానంలో అదే సామాజిక తరగతికి చెందిన ధర్మాన ప్రసాదరావుతో భర్తీ చేసి, సామాజిక సమీకరణాల సమతుల్యత పాటించిందన్న చర్చ నడుస్తోంది.

మోగనున్న బడి గంట

నేడు పాఠశాలల పునఃప్రారంభం

ప్రజాశక్తి - టెక్కలి

50 రోజుల తర్వాత బడి గంట మోగనుంది. ఏప్రిల్ 24వ తేదీ నుంచి ఈనెల 12వ తేదీ వరకు సెలవుల అనంతరం గురువారం తరగతులు ప్రారంభం కానున్నాయి. విద్యాశాఖ షెడ్యూల్ ప్రకారం ఈనెల 12వ తేదీ నుంచే పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉండగా, కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఒక రోజు వాయిదా పడింది. నేటి నుంచి ఎప్పట్లానే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 9 నుంచి 3.40 గంటల వరకు, ఉన్నత పాఠశాలలు 9 గంటలకు ప్రారంభమై నాలుగు గంటలతో ముగియనున్నాయి.

జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 3,053 ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 1995, ప్రాథమికోన్నత పాఠశాలలు 469, ఉన్నత పాఠశాలలు 589 ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ పాఠశాలలు 2,655 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలు 1916, ప్రాథమికోన్నత పాఠశాలలు 332, ఉన్నత పాఠశాలలు 407 ఉన్నాయి. జిల్లాలో గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలలు 398 ఉన్నాయి. వాటిలో ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ 394, సిబిఎస్ఇ సిలబస్‌తో నడుస్తున్న ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ నాలుగు ఉన్నాయి. జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో కలిపి మొత్తం 2.90 లక్షల పైబడి విద్యనభ్యసిస్తున్నారు.

జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. తమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సాయంతో గ్రామంలో ఉన్న ఇతర విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను వివరించి వారిని ఒప్పించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పదో తరగతిలో తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ర్యాంకులు, ఉత్తీర్ణతా శాతంతో కరపత్రాలను పంచారు. మరోవైపు పాఠ్య పుస్తకాలు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోకి చేరుకున్నాయి. గత ప్రభుత్వం జగనన్న విద్యా కానుక పేరిట కిట్లను అందజేయగా, కొత్త ప్రభుత్వం దాని పేరును మార్చింది. వాటికి స్టూడెంట్ కిట్లు అని నామకరణం చేసింది. జిల్లాకు వచ్చిన కిట్ల మేరకు పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి గత ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పేరు పెట్టగా, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని పిఎం పోషక్‌గా మార్చింది.

అచ్చెన్నాయుడు అనే నేను...

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న అచ్చెన్నాయుడు

జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కేబినెట్ మంత్రులూ ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రివర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తర్వాత అచ్చెన్నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. అచ్చెన్నాయుడు ప్రమాణ స్వీకారాన్ని చూసేందుకు జిల్లా నుంచి భారీగా టిడిపి శ్రేణులు తరలివెళ్లాయి. కేబినెట్ మంత్రిగా అచ్చెన్నాయుడుకి అవకాశం లభించడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

జూన్ 12

నాలుగేళ్ల కిందట అరెస్టు...

నేడు మంత్రిగా ప్రమాణం

ప్రజాశక్తి - నౌపడ

సరిగ్గా నాలుగేళ్ల కిందట ఇఎస్ఐ స్కామ్ కేసులో టెక్కలి ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 20, 2020న వేకువజామున ఆయన స్వగ్రామమైన నిమ్మాడకు పెద్దసంఖ్యలో పోలీసులు చేరుకున్నారు. ఇంటి గేట్లు దూకి ఆయన్ను బలవంతంగా అరెస్టు చేశారు. నాలుగేళ్ల తర్వాత జూన్ 20, 2024న అదే పోలీసు బలగాలు, అత్యున్నత స్థాయి ప్రభుత్వ యంత్రాంగం, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, గవర్నర్ ఎదుటనే రాష్ట్ర మంత్రిగా అచ్చెన్నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. నాడు నిస్తేజంగా ఉన్న టిడిపి కేడర్, నేడు ఆయన మంత్రి పదవి చేపట్టడంతో ఉత్సాహం నెలకొంది. ఇదే అంశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అచ్చెన్నాయుడును అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు (ఫైల్)

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి మీనాక్షి

ప్రజాశక్తి - పోలాకి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. మండలంలోని గుప్పిడిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జోగంపేటలో గల పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటివల్ల సాధారణ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ప్రతిఒక్కరూ రోజుకు నాలుగైదు లీటర్ల శుద్ధమైన నీరు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగు కుంటలు, నిత్యం వాడే ఫ్రిడ్జ్ కనీసం వారానికోసారైనా శుభ్రపరచుకోవాలని చెప్పారు. లేకుంటే ఫ్రిజ్ లోపల, కింది భాగాన నీరు నిల్వ ఉండడంతో లార్వా తయారవుతుందని తెలిపారు. వాటివల్ల డెంగీ, మలేరియా వంటి జ్వరాలు వస్తాయన్నారు. జిల్లా మలేరియా నివారణ అధికారి పి.వి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలని చెప్పారు. గ్రామాల్లో వ్యర్థపు నీరు వీధుల్లోకి విడిచిపెట్టకుండా ఇంకుడుగోతులు తవ్వుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో సిసి కె.వి నారాయణరావు, గుప్పిడిపేట పిహెచ్‌సి వైద్యాధికారులు చందన్, రత్నరాజ్, మలేరియా అధికారులు ఎఎంఒ శ్రీనివాసరావు, ఎస్‌విఒ సూరిఅప్పారావు, సిహెచ్‌ఒ సత్యవతి, హెచ్.వి ఇస్తార్‌రాణి, ఎఎన్‌ఎంలు వనజాక్షి, ఈశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ మీనాక్షి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

'ఉపాధి'ని పట్టణాలకు విస్తరించాలి

వ్య.కా.స జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉపాధి హామీని పట్టణ ప్రాంతాలకూ విస్తరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన నగరంలోని ఆ సంఘ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధి హామీ పనిదినాల సంఖ్యను పెంచాలన్నారు. బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టబోయినట్లయిందన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందని, అది ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందని చెప్పారు. కేంద్ర, రాష్ట్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. సమావేశంలో ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిర్ల ప్రసాద్, గంగరాపు సింహాచలం, ఉపాధ్యక్షులు జి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

మాట్లాడుతున్న సంతోష్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పాఠశాలల్లో చదువుకోవాల్సిన వయసులో పనులు చేయడం చట్టరీత్యా నేరమని జూనియర్ ఛాంబర్స్ ఆఫ్ ఇండియా జోన్ కో-ఆర్డినేటరు దూసి సంతోష్ అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతిఒక్కరూ బాధ్యతతో సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలోని చైతన్య సహకార జూనియర్ కళాశాలలో బాల కార్మిక నిర్మూలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జెసిఐ పనిచేస్తోందని చెప్పారు.

బాలలను పనిలో కాకుండా బడిలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. బాల కార్మికుల చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలలను పనిలో పెట్టుకునే యజమానులు శిక్షార్హులని తెలిపారు. కార్యక్రమంలో జెసిఐ శ్రీకాకుళం వ్యవస్థాపకులు జామి భీమశంకర్, అధ్యక్షులు అనిల్, బి.మధు, మణికుమార్, జయకృష్ణ, ప్రదీప్, బరాటం సంతోష్, మిమిక్రీ శివ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

శ్రీకాకుళం అర్బన్ : క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. నగరంలోని ఆదివారంపేటలో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యారోగ్యశాఖ, న్యాయసేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమన్నారు. ఆస్తులను భద్రపరుచుకునే రీతిలో ఆరోగ్య భద్రతపైనా శ్రద్ధ చూపడం ద్వారా కుటుంబానికి మేలు చేసినవారవుతారన్నారు. వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వైద్యుల సూచనలతో తగిన మందులు వాడి నయం చేయించుకోవచ్చని చెప్పారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు, వైద్యాధికారులు వెంకట్, హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానాను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

PASSPORT MISSING

I, **DANGA BHASKARA RAO,** S/o Santa Rao Ramalayam Veedhi, Baruva Kotturu Village, Baruva Post, Sompeta mandalam, Srikakulam district, AP.

I was issued passport vide **PASSPORT NO. M4744436** as issued by the passport authorised visakhapatnam, which was last by me on **20-05-2024** while I was coming from palasa to baruva by bus I found Missing my Original passport. I tried my best of efforts but it was not traced by me. Now, I wanted to apply for Duplicate for which this affidavit is required.

NOTICE

To,
Siripurapu Chakra Kumar
(PAN: DHBPS4664), Managing Partner
M/s Shree Balaji Udyog,

M/s Shree Balaji Udyog, a partnership firm incorporated vide partnership deed dated September 1, 2014 with principal place of business at D.No 6-1-30, 1st Floor, Palakonda Road, Near Gandhi Park, Srikakulam – 532001.

I, P.S. Mastan Rao, the other partner of the said firm have been unable to reach you since more than the past 9 years. I have no role or knowledge of any operations of the firm. You have been the sole operator of the firm since the beginning and it has come to my knowledge that you have failed to discharge statutory dues to ESI Authorities.

I understand that all written communications addressed to you have been returned undelivered and you have absconded from fulfilling your responsibilities and duties as the Managing Partner of the Firm.

In this regard, this notice has been published to inform you of the dissolution of the said partnership firm w.e.f. September 1, 2015 as I have no knowledge or role in any of the operations of the firm.

I am in no way liable or personally responsible for all the acts, defaults, dues, penalties for acts that have been committed by you in the past.

In case of any objections, contact me on or before June 20, 2024 at **tellhindustan@gmail.com** and **tellmastan@gmail.com.**
The previous notice was mistakenly issued on June 09, 2024 where it was mentioned as July 15, 2024. Kindly read it as June 20, 2024 for objections if any.

P.S. MASTAN RAO
Ph: +919000103366

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I. A. 452/2019 IN OS 71/2016

BETWEEN:
GURJA VENKATA RAMANA ...PETITIONER / PLAINTIFF
AND
SANTHOSHINI DORA ... RESPONDENTS/DEFENDANT

To
SANTHOSHINI DORA W/o Dilipkumar Dora, R/o D. No: 18-170, kovila street, Narasannapeta SRIKAKULAM district.

NOTICE

Please take notice that the above suit is stands posted on **05-07-2024** for your appearance before the Hon'ble Court, therefore you are hereby directed to appear before this Hon'ble Court on **05-07-2024** at **10.30** a.m. either in person or through an advocate, failing which the matter will be decided in your absence.

DHAVALA VIJAYALAKSHMI
DAVALA PRAVALLIKA
Advocates
Davala Seethamma Colony,
G.T. Road, Srikakulam.
Ph:94406 83517, 97049 86089.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S.NO:563/2023

BETWEEN:
PATNALA SOBHA RANI ... PLAINTIFF
AND
PATNALA SUNITHA ... DEFENDENT

To
PATNALA SUNITHA W/O HARANADH, own business of Sai Chandramouli Agency, Chinnabaratam Street, Srikakulam Town & District.

NOTICE

Please take notice that the above suit is stands posted on **19-06-2024** for your appearance before the Hon'ble Court, therefore you are hereby directed to appear before this Hon'ble Court on **19-06-2024** at **10.30** a.m. either in person or through an advocate, failing which the matter will be decided in your absence.

DHAVALA VIJAYALAKSHMI
DAVALA PRAVALLIKA
Advocates
Davala seethamma Colony,
G.T. Road, Srikakulam.
Ph:94406 83517, 97049 86089.

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, AT SRIKAKULAM
I.A. 716/2022 IN O.S NO. 51/2022

Between:- **Vommi @Jannela Roja Ramani** ...Petitioner/Plaintiff
And:**Jannela Narasimha Murthy And Others** ...Respondents/ Defendants

To,
D13:- Chatti Yasoda Radhika, W/o late Jannela Mahesh Kumar, Hindu aged about 45 years, R/o D.No.8-9-10/1 Chittaranjan Street, Srikakulam, 532001, Aadhar No.690176683694.
D14:- Jannela Venkata Lalith Roshan, S/o late Jannela Mahesh Kumar, Hindu aged about 22 years, R/o D.No.8-9-10/1, Chittaranjan Street, Srikakulam -532001, Cell No.7702058560, Aadhar No.491772110069.
D15:- Jannela Madhurya Srikari, D/o late Jannela Mahesh Kumar, Hindu aged about 17 years R/O.D.No.8-9-10/1, Chittaranjan Street, Srikakulam- 532001, Aadhar No.795225552849.

NOTICE

Please Take notice that the above matter stands posted on 20/06/2024 for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **20-06-2024 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

P. V. RAMANA DAYAL
M.A.BL., ADVOCATE,
ILLISIPURAM,
SRIKAKULAM. CELL: 9849171366

మాట్లాడుతున్న జడ్జి జ్యోత్స్న

ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి- పొందూరు

ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలని పొందూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యాన బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యర్థాలను సేకరించడం, వేరు చేయడం, శుద్ధి చేయడం వంటి ప్రక్రియలు సరైన పద్ధతిలో చేయాలని సూచించారు. డంపింగ్ యార్డులు నిర్వహణలో లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. వ్యర్థ పదార్థాల నిర్వహణలో లోపాలు వల్లే అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని చెప్పారు. ప్లాస్టిక్‌తో ముప్పు పొంచి ఉందని, వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. సదస్సులో సర్పంచ్ రేగిడి లక్ష్మి, న్యాయవాదులు బ్రహ్మాజీ, కె.కృష్ణారావు, ఎం.రాము, పంచాయతీ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్లు

ఫారం-16లు అందుబాటులో ఉంచాలి

ఆమదాలవలస : పెన్షనర్లకు ఫారం-16లు అందుబాటులో ఉంచాలని పెన్షనర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురవరపు సిమ్మినాయుడు బొడ్డేపల్లి జనార్ధనరావులు కోరారు. ఈ మేరకు సబ్‌ట్రెజరీ అధికారి ఎస్.సువర్ణ రాజును బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. సబ్ ట్రెజరీ అధికారి స్పందించి పెన్షనర్లకు గురువారం నుంచి అందుబాటులో ఫారం-16లు ఉంచుతామని తెలిపారు. పెన్షనర్లు ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 31 లోగా ఈ ఫైలింగ్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు కోశాధికారి హెచ్.వి.సత్యనారాయణ, పేడాడ భానోజీరావు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరి

రికార్డులను పరిశీలిస్తున్న ఎంఇఒ ధనుంజయ మజ్జి

కవిటి: ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఎంఇఒ ధనుంజయ మజ్జి సూచించారు. కవిటి ఎస్విజె, కళ్యాణి ఆంగ్ల పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య, పాఠశాలకు ఉన్న అనుమతులు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో బొరివంక, రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సనపల రామకృష్ణ, శివరాం ప్రసాద్‌పాడి తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులను పనిలో పెట్టడం నేరం

టెక్కలి రూరల్ : మాట్లాడుతున్న జడ్జి తేజచక్రవర్తి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

బాల కార్మికులను పనిలో పెట్టడం చట్టరీత్యా నేరమని టెక్కలి జూనియర్ సివిల్జడ్జి తేజ చక్రవర్తి మల్ల అన్నారు. బాల కార్మిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపిడిఒ కార్యాలయ సమావేశంలో ఐసిడిఎస్ సిబ్బందితో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయలక్ష్మి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు దివ్వెల వివేకానంద పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: పద్దెనిమిదేళ్లలోపు పిల్లలను పనుల్లో పెట్టరాదని, అలా పెట్టినవారిపై కఠిన శిక్షలు ఉంటాయని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు అన్నారు. బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగ కొత్తపేటలోని షాపులు, హోటళ్ల యజమానులకు న్యాయసేవలు కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలందరూ బడికి వెళ్లి చదువు అభ్యసించి, వారి భవిష్యత్‌కు చక్కటి మార్గాలు వేసుకోవాలని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు పేదరికం, ఇతర కారణాలతో పిల్లలను పనిలో పెట్టరాదని అన్నారు. బడిఈడు పిల్లలను పాఠశాలకు మాత్రమే పంపాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు బమ్మిడి నారాయణరావు, కార్యదర్శి యు.తిరుమలరావు, వెలమల అప్పలనాయుడు, న్యాయవాది వై.లక్ష్మణరావు, పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : ర్యాలీ నిర్వహిస్తున్న నర్సింగ్ విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్ : బాలకార్మిక వ్యవస్థ నిర్మూళనకు నిబద్ధతతో పని చేయాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.మోచేల్ పిలుపునిచ్చారు. జిజిహెచ్ ఆవరణలో ఉన్న నర్సింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యాన ప్రపంచ బాలకార్మిక నిర్మూళన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉషాపాణిగ్రహి, పద్మావతి, సునీత పాల్గొన్నారు.

సాగుకు కష్టాలు

సొంత డబ్బులతో మరమ్మతులు చేస్తున్న రైతులు

విద్యుత్ మరమ్మతులు చేస్తున్న రైతులు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని పుటియాదల రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. ఒకేఒక 100 కెవి ట్రాన్స్ ఫార్మర్‌పై 50 వరకు మోటారు కనెక్షన్లు ఉండడంతో వీరికి నిరంతరం విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. వాస్తవానికి ఒక 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌పై 20 నుంచి 25 వరకు విద్యుత్ కనెక్షన్లకు అవకాశం ఉంటుంది. కానీ, ఇక్కడ రెట్టింపు సంఖ్యలో కనెక్షన్లు ఉండడంతో ఫీజులు పోవడం, ట్రిప్ అయిపోవడం, కేశారం సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు సరిపడే విద్యుత్ సిబ్బంది లేకపోవడం స్థానికంగా సమస్యగా మారుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో నారుమడులు సిద్ధం చేసుకోవడానికి రైతులు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని పొలాల్లో విద్యుత్ మరమ్మతులు చేసుకుంటున్నారు. సమయం మించిపోతే నారుమడులు సక్రమంగా మొలకెత్తవని, కానీ, ప్రస్తుతం నారుమడులు వేసేందుకు సమయానికి విద్యుత్ సరఫరా ఉండడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా తమ పరిధిలో మరో ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి, తుప్పు పట్టిన కేశార్ములు మార్చాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా సాగుకు విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

జోరుగా దొంగతనాలు

భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి- బూర్జ

మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయ ఆందోళనలకు గురవుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తరచూ దొంగతనాలు జరిగిన సంఘటనలు చోటుచేసుకోవడంతో కంటిమీద కునుకు లేకుండా ఉంటున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాలపై స్థానిక పోలీసులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే పలు దొంగతనాలు జరగడం తమకు ఆవేదనకు గురి చేస్తుందని వాపోయారు. గత నెలలో మండలంలోని సింగన్నపాలెంకు ఆర్‌టిసి ఉద్యోగి బాబూరావు భార్య వరలక్ష్మి మెడలో గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అలాగే ఎబిసి పేటలో ఇదేవిధంగా మహిళ మెడలో పుస్తెలతాడును రాతి సమయంలో గుర్తుతెలియ వ్యక్తులు అపహరించుకొని పోయారు. మండలంలోని కాంట్లాంకు చెందిన వృద్ధురాలికి చెందిన 40 తులాల వెండి కడియాలను దొంగలించకపోయారు. తాజాగా సోమవారం రాత్రి మండలంలోని చీడివలసలో కోడి అప్పలనాయుడు ఇంట్లో నాలుగున్నర తులాల బంగారం, వెండి వస్తువులు కూడా అపహరించుకుపోయారు.

అలాగే వివిధ గ్రామాల్లో రైతులకు చెందిన పనిముట్లు, యంత్రాలు, మోటర్లు సైతం దొంగలు దోచుకుపోతున్నారు. ఎన్నడూ లేనివిధంగా దొంగలు వీరవిహారం చేసి దోపిడీలకు పాల్పడుతున్నారు. పోలీసు యంత్రాంగం స్పంచాల్సిన అవసరం ఉందని వాపోయారు. దీనిపై ఎస్ఐ జి.వి.ప్రసాద్‌ను వివరణ కోరగా, గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించామన్నారు. రాత్రుల వేళల్లో ఆరుబయట నిద్రించకపోవడమే మంచిదన్నారు.

టెక్కలి నియోజకవర్గానికి గుర్తింపు

టెక్కలి: దేశ, రాష్ట్ర రాజకీయాల్లో టెక్కలి నియోజకవర్గానికి మంచి గుర్తింపు లభించింది. దేశంలో మరలా ఆధికారాన్ని చేపట్టిన బిజెపి ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండలం నిమ్మడకు చెందిన చెందిన వారు. రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడుదీ నిమ్మాడే. దీంతో టెక్కలి నియోజకవర్గం కావడంతో ఈ గుర్తింపు చోటుచేసుకుంది. అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలోను కీలక బాధ్యతలు చేపట్టనున్న ఇద్దరు ఒకే కుటుంబ సభ్యులు కావడంతో కోటబొమ్మాళి మండలం నిమ్మాడకు ప్రత్యేకత చోటు చేసుకుంది.

'దువ్వాడ' పరామర్శ

టెక్కలి రూరల్ : ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి అధికారం కోల్పోవడం, టెక్కలిలో దువ్వాడ శ్రీనివాస్ ఓటమితో అక్కవరానికి చెందిన వంజంగి రామారావు కృంగిపోయి ఆత్మహత్య చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్‌ఎస్ఐ ఈదు శ్రీరాములు మతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మృతుల కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఆయనతోపాటు అక్కవరం సర్పంచ్ అప్పలనాయుడు, చింతాడ గణపతి, గాంధీ, విశ్వనాథం, తేజ ఉన్నారు.

పరామర్శిస్తున్న శ్రీనివాస్

పాటల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు

పాటల పుస్తకం ఆవిష్కరణ

అభ్యుదయ పాటల పుస్తకాన్ని ఒక ఫంక్షన్ హాల్‌లో దళిత శోధన మంచ్ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిఐటియు నాయకులు వి.జి.కె మూర్తి, కె.శ్రీనివాసు, చింతాడ రామచంద్రరావు, ఎస్‌ఎఫ్ఐ నాయకులు అశోక్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, శ్రీకాకుళం

మాజీ వైస్ ఎంపిపి రాజు మృతి

రాజు (ఫైల్)

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కొమరల్తాడ మాజీ సర్పంచ్ బచ్చల రాజు గురువారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్న ఆయన బుధవారం పలాసలోని ప్రభుత్వాస్పత్రిలో తుది శ్వాస విడిచారు. మూడుసార్లు కొమరల్తాడ సర్పంచ్‌గా, కొత్తపేట వన సంరక్షణ సమితి అధ్యక్షునిగా ప్రజలకు సేవలు అందించారు. ప్రస్తుతం టిడిపి జిల్లా సమన్వయ కమిటీ సభ్యునిగా మండలంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈయనకు కుమారులు రంజిత్ కుమార్ వర్మ, విజయ్ కుమార్ వర్మ, ఉన్నారు. ఆయన మృతిపై మాజీ ఎంపిపి మళ్ల సూర్యనారాయణ, సర్పంచ్ చింత రాజు, మాజీ సర్పంచ్ దుర్రి నారాయణస్వామి, సైనూరు మాజీ సర్పంచ్ అట్టడ రఘుపతిరావు సంతాపం తెలిపారు.

వ్యాన్‌లో మృతి చెందిన కోళ్లు

వ్యాను బోల్తా : 1500 కోళ్లు మృతి

లావేరు : మండలంలోని బెజ్జిపురం 16వ నంబరు జాతీయ రహదారిపై బుధవారం కోళ్ల వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు గాయాలు కాగా, సుమారు 1500 కోళ్లు మృతి చెందాయి. శ్రీకాకుళం నుంచి నుండి విశాఖ వెళ్తున్న కోళ్ల వ్యాన్ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బోల్తా పడిన వ్యానులో 1600 కోళ్లు ఉన్నాయి. గాయపడిన డ్రైవర్, క్లీనర్‌ను హైవే అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. రోడ్డుకు అడ్డంగా వ్యాన్ బోల్తా పడడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యలను క్రమబద్ధీకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోటబొమ్మాళి : అచ్చెన్నాయుడును కలిసిన శైలజ, తదితరులు

మంత్రికి శుభాకాంక్షలు

కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అమరావతిలో బుధవారం మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో మంత్రి ఛాంబర్‌లో టెక్కలి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షులు, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్, న్యాయవాది పూజారి శైలజలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే కోటబొమ్మాళి మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రి అచ్చెన్నాయుడుకు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పూజారి తారక్‌సత్యతేజ పాల్గొన్నారు.

టెక్కలి : టిడిపి బగాది శేషగిరి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు.

మేధాశక్తిని పెంచేందుకే స్కాలర్‌షిప్ పరీక్షలు

బహుమతులతో విద్యార్థులు

ప్రజాశక్తి- పలాస

విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందించేందుకు స్కాలర్ షిప్ పరీక్ష ఉపయోగపడుతుందని కాశీబుగ్గ చినబడాం సాయి శిరీష ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కవిటి భారతి అన్నారు. కాశీబుగ్గ చినబడాం సమీపంలోని సాయి శిరీష ఉన్నత పాఠశాలలో పలాస, వజ్రపుకొత్తూరు, మందస, నందిగాం, రాజాం, ఇచ్ఛాపురం తదితర మండలం నుంచి 300 మంది విద్యార్థులు ఈ నెల 8న సాయి శిరీష ఉన్నత పాఠశాల ఆధ్వర్యాన శ్రీకృష్ణ సాహితీ స్కాలర్ షిప్ ట్యాలెంట్ పరీక్ష నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బుధవారం నగదు పారితోషికం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ట్యాలెంట్ పరీక్షలు, వ్యాసరచన తదితర పోటీల్లో విరివిగా పాల్గొనడం ద్వారా మేధాశక్తి పెరుగుతుందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదువుకొనేందుకు దోహదపడుతాయన్నారు. అనంతరం గెలుపొందిన బి.దేవాన్ష్‌రాంకు రూ.5 వేలు, వి.చైతన్యకు రూ.5వేలు, ఎస్.వర్షిత్‌కు రూ.5 వేలు, పి.ప్రవీణ్‌కు రూ.5 వేలు సిహెచ్.శ్యామ్‌కార్తీక్‌కు రూ.3 3 వేలు, కె.కేధారీష్ రూ.3 వేలు, ఎ.హర్షితకు రూ.3 వేలు, జి.బిందుకు రూ.3 వేలు ఇలా... 11 మంది విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సాయి శిరీష ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఇఒలు

ప్రజాశక్తి- పలాస

పలాస మండల రిసోర్స్ కేంద్రం వద్ద ఎంఇఒలు సిహెచ్.శ్రీనివాసరావు, చెరుకుపల్లి సత్యం బుధవారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 7,315 మంది విద్యార్థులు ఉండగా, 6,4147 పాఠ్యపుస్తకాలు అవసరమయ్యాయి, సుమారు 50 వేలు పాఠ్యపుస్తకాలు వచ్చాయని, వాటిని మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకా రావాల్సిన పాఠ్యపుస్తకాలు వచ్చిన వెంటనే విద్యార్థులకు పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ పి.బాలరాజు, శివకుమార్, పిఆర్‌పిలు శేషగిరి, సునీల్, కేశవరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

దివ్యతేజశ్రీకి సత్కారం

దివ్యతేజశ్రీని సత్కరిస్తున్న గ్లోబల్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్ : ప్రతిభ గల పేద విద్యార్థులను ఉన్నత చదువులకు వెళ్లేందుకు గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ కొన్నేళ్లుగా ఆర్థికంగా చేయూత నందిస్తోంది. వారి ఆర్థిక సహాయంతో కాకినాడ ఆదిత్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకుని జెఇఇ అడ్వాన్స్‌లో 3,700 ర్యాంకు సాధించిన చింతగడ దివ్యాతేజశ్రీ ఇంటర్మీడియట్‌లోనూ 979 మార్కులు సాధించింది. నగరంలోని ఎ వన్ హోల్లో బుధవారం ఆమెను గ్లోబల్ సంస్థ ఆధ్వర్యాన బుదవారం సత్కరించారు. కార్యక్రమంలో కెరియర్ ఫైర్ సాయిబాబా, సిస్టేట్ ప్రెసిడెంట్ మణిశర్మ, శర్వాణి విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ సత్యవాణి, లయన్స్ క్లబ్ సెక్రటరీ టి.గోపి, జీవో స్పోక్స్ పర్సన్ స్వరూప్, కాకినాడ ఆదిత్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : పాల్గొన్న అధికారులు

చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రసారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు తిలకించడానికి జిల్లా కేంద్రంలో ఎల్ఇడి స్క్రీలను జిల్లా యంత్రాంగం అమర్చింది. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని తిలకించారు. నియోజకవర్గ కేంద్రాల్లోనూ, మండల కేంద్రాల్లోనూ ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యక్ష ప్రాసారానికి శ్రీకాకుళం ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య, ఐఅండ్‌పిఆర్ ఎడి చెన్నకేశవరావు, డిపిఆర్‌ఒ బాలమాన్‌సింగ్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణస్వీకారం లైవ్ వీక్షణ ఏర్పాట్లను తహశీల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యాన చేపట్టారు. ఆదిత్యకళ్యాణ మండపంలో ప్రమాణస్వీకారం లైవ్ ఏర్పాట్లు చేపట్టగా, టెక్కలి నియోజకవర్గం పరిధిలోని టెక్కలి, నందిగం, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల నుంచి వివిధ శాఖల ఉద్యోగులు హాజరయ్యారు.

టిడిపి కార్యాలయంలో...

పలాస : చంద్రబాబు ముఖ్యమంత్రిగా విజయవాడ కేసరపల్లి ఐటి పార్కు వద్ద ప్రమాణస్వీకారం చేశారు. పలాస టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన టివిలో ప్రచారం అవుతున్న చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం ఉత్సవాన్ని ప్రభుత్వ అధికారులు వీక్షించారు. అనంతరం ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలో టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణస్వీకారం లైవ్ టెలికాస్టులో వెలుగు ఎపిఎం ప్రసాదరావు ఆధ్వర్యాన స్థానిక మహిళా సంఘం భవనంలో ఏర్పాటు చేశారు. ప్రమాణస్వీకారాన్ని చూసేందుకు మహిళ సమైక్య సిబ్బంది, సంఘ సభ్యులు తరలివచ్చారు.

క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు

గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నందిని

ప్రజాశక్తి- నౌపడ

గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నౌపడ, సంతబొమ్మాళి పిహెచ్‌సి వైద్యులు సూచించారు. నౌపడ పిహెచ్‌సి జెమ్స్ ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో 47 మంది గర్భిణులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, స్కానింగ్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నందిని గర్భిణులు పాటించాల్సిన జాగ్రత్తలను, ఆరోగ్యంపై శ్రద్ధ, తీసుకోవాల్సిన పౌష్టికాహారం నియమాలు తెలియజేశారు. అలాగే సంతబొమ్మాళి పిహెచ్‌సిలో జెమ్స్ ఆధ్వర్యాన 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నౌపడ వైద్యాధికారి ఓ.పరిమళ, సంతబొమ్మాళి వైద్యాధికారులు సంధ్యారాణి శివరంజని, జెమ్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ మాలతి, మేనేజర్ చిన్నారావు, ఏరియా మేనేజర్ అప్పన్న, పిఆర్‌ఒ రమేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న రాజా

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రకృతి వ్యవసాయంతో అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగం ఎన్‌ఎఫ్ఎ రాజా అన్నారు. మండలంలోని నిమ్మతొర్లాడలో సిబ్బందితో కలిసి ప్రకతి వ్యవసాయంపై బుధవారం సమీక్షించారు. ముందుగా రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న క్షేత్రాలను ఏ-గ్రేడ్ మోడల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పనిసరిగా రైతులు వివరాలు ఐసిఆర్‌పి రికార్డ్స్‌లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. నవధాన్యాలు వేసిన రైతుల వివరాలను, పంటలకు పూర్తిగా ఆచరించిన పద్ధతులను తదితర వివరాలనూ నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్‌ఎఫ్‌ఎస్ బాబాజీ, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మీనాయుడు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణుల ఆనందోత్సాహం

ప్రజాశక్తి- పోలాకి

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం పలు గ్రామాల్లో యువకులు, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సవాలు నిర్వహించారు. మండలంలోని పోలాకి, వెదుళ్లవలస, అంపలాం, గాతలవలస, గొల్లలవలస ఇలా అన్ని గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి ఆనందంగా పంపిణీ చేశారు. రేవుఅంపలాంలో కె.యోగి, ఎం.త్రినాథరావు, ఆర్.శ్రీధర్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.వెంకునాయిడు, అప్పలరెడ్డి, యోగి, గిరిధర్ పాల్గొన్నారు.

నందిగాం : సందడి చేస్తున్న గ్రామస్తులు

లావేరు : నారా చంద్రబాబునాయుడు బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాన‌స్వీకారం సందర్భంగా మండల కేంద్రం లావేరులో ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర ఆధ్వర్యాన టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. తొలుతగా లావేరు కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే తాళ్లవలసలో టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి ముప్పిడి సుజాత ఆధ్వర్యాన ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముప్పిడి మురళి, లంకలపల్లి శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు ఎన్.త్రినాథ్, లంకలపల్లి ఆనంద్‌బాబు, ఎం.మల్లీశ్వరరావు, గండి సురేష్ పాల్గొన్నారు.

లావేరు : ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

శ్రీకాకుళం రూరల్ : అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా, అచ్చెన్నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండలంలోని బట్టేరు, నైర, సింగపురం తదితరు గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు అన్నదానం నిర్వహించారు. కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం, గొండు శంకర్ ఎమ్మెల్యేగా గెలువడంతో సంబరాలు చేసుకున్నారు.

నందిగాం : ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో గ్రామాల్లో టిడిపి నాయకులు ర్యాలీలు, సంబరాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు తినిపించారు.

రామ్మోహన్‌నాయుడుతో టిడిపి నాయకులు

కోటబొమ్మాళిని అభివృద్ధి చేయాలి

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని మండల టిడిపి శ్రేణులు కేంద్ర పౌరవిమనాయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును కోరారు. అమరావతిలో సిఎంచంద్రబాబు ప్రమాణస్వీకారానికి వచ్చారు. దీంతో కోటబొమ్మాళి మండల టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కోటబొమ్మాళి మండలాన్ని జిల్లాలో గుర్తింపు పొందిన మండలంగా తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపిపి వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, కోరాడ పెద్దగోవింద్ పాల్గొన్నారు.

రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న బాబూరావు

నామినేటెడ్ పదవులకు రాజీనామా

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో కావడంతో గత ప్రభుత్వంలో పొందిన వివిధ పదవుల్లో ఉన్న నేతలు వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇచ్ఛాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబూరావు మార్కెట్ కమిటీ సిఇఒకు పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్ పిఎసిఎస్ సిఇఒలకు తమ రాజీనామా పత్రాలను బుధవారం అందజేశారు. ఇప్పటికే సీడాప్ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవికి త్వరలో రాజీనామా చేస్తానని దుక్క లోకేశ్వరరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వివిధ పదవులు పొందిన నేతలు పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు సమర్పించామని తెలిపారు.

గ్రామీణ విద్యార్థులకు ఆమె 'స్ఫూర్తి'

కవిటి: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మార్పు సాయిస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లోల్ల రాజేష్, జెడ్‌టిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్, కో-ఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్ అన్నారు. ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్‌లో సాయిస్ఫూర్తి 6,728 ర్యాంకును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ప్రాథమిక విద్య చదివిన కళ్యాణి పాఠశాలలో బుధవారం ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రాథమిక నుంచి పదో తరగతి వరకు గ్రామీణ ప్రాంతంలో చదివి జెఇఇలో మంచి ర్యాంకు సాధించిన సాయిస్ఫూర్తిని విద్యార్థులు అనుసరించాలని సూచించారు. భవిష్యత్‌లో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఎఒ మాదినరాణి, ప్రిన్సిపాల్ బిందుమాధవి పాల్గొన్నారు.


సాయిస్ఫూర్తిని సత్కరిస్తున్న నాయకులు